నమస్తే తెలంగాణ

# క్రీడలతో శారీరక, మానసిక వికాసం




కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత



మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు

మేడ్చల్, డిసెంబర్ 20 : క్రీడలతో శారీరక, మానసిక వికాసం సాధ్యపడుతుందని, విద్యార్థులు క్రీడల వైపు దృష్టి సారించాలని మల్లారెడ్డి విద్యా సంస్థల డైరెక్టర్ శాలిని, మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత, మార్షల్ ఆర్ట్స్ శిక్షకురాలు ప్రతిభ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. చాలా మంది తల్లిదండ్రులు క్రీడలు విద్యకు ఆటంకంగా భావిస్తారన్నారు. కానీ ఆటతో చదువుపై ఫోకస్ పెరుగుతుందన్నారు.

శారీరకంగా, మానసికంగా ధృఢత్వం సమకూరుతుందని తెలిపారు. కళాశాలలో ఆసక్తి ఉన్న విద్యార్థినులను క్రీడల్లో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. విద్యార్థినులతో ఆటలు, కరాటే, కుంగుపూ, మార్షల్ ఆర్ట్స్ ద్వారా స్వీయరక్షణను మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఈ క్రీడా పోటీల్లో నగరంలోని వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, బాస్కెట్‌బాల్, త్రోబాల్ తదితర పోటీలను నిర్వహించారు.

21/12/2024 | Hyderabad | Page : 3
Source : https://epaper.ntnews.com/

# క్రీడలతో సమాజంలో ప్రత్యేక గుర్తింపు

మేడ్చల్, న్యూస్‌టుడే: విద్యార్థి జీవితంలో అనేక రుగ్మతలను అధిగమించడానికి క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని మల్లారెడ్డి కళాశాల డైరెక్టర్ షాలినిరెడ్డి అన్నారు. మల్లారెడ్డి మహిళా కళాశాలలో "టెక్‌ట్రోఫీ- 2024" రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఆటలతో శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం ఉంటుందన్నారు.

మన తెలంగాణ

# విద్యతోపాటు క్రీడలు అవసరమే



**మన తెలంగాణ/మేడ్చల్ :** విద్యార్థి జీవితంలో చదువుతో పాటు ఆటలు అవసరమని మల్లారెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ శాలిని రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడలో గల మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. రుగ్మతలను అధిగమించడానికి క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. మా ర్షల్ ఆర్ట్స్ క్వీన్ ప్రతిభ మాట్లాడుతూ విద్యార్థులు తమను తాము ర క్షించుకోవడానికి స్వీయ రక్షణ పద్ధతులను మెరుగుపరుచుకోవాలన్నా రు. క్రీడలతో మనిషి ఆలోచన సామర్థ్యం, ఏకాగ్రత పెరుగుతాయన్నా రు. లక్ష్యాలను నిర్దేశించుకుని నేరవేర్చుకునేలా పని చేయాలని సూచించారు. స్పోర్ట్స్ మీట్ లో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, , బాస్కెట్ బాల్, త్రో బాల్ పోటీలను నిర్వహిస్తున్నామని, పోటీల్లో వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత తెలిపారు. విద్యార్థిణులు చదవుతో పాటు క్రీడా రంగంలో ప్రోత్సహించేందుకు ప్రతీ ఏటా స్పోర్ట్స్‌మీట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీ డా రంగంలో విద్యార్థులు రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చదువులతో పాటు క్రీడల్లో రాణించాలి



స్పోర్ట్స్ పరేడ్ నిర్వహిస్తున్న విద్యార్థులు

మేడ్చల్ టౌన్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువులకు పరిమితం కాకుండా ఆటల పోటీల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఎంఆర్‌జీఐ డైరెక్టర్ శాలిని అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమేన్స్(యూజీసీ)లో శుక్రవారం రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంఆర్‌జీఐ డైరెక్టర్ శాలిని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మార్షల్ ఆర్ట్స్ క్వీన్ ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.